సాక్షి పెద్దపల్లి
శనివారం । 12 । ఏప్రిల్ । 2025



వైభవంగా శకటోత్సవం

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శకటోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.



మహమ్మాయి బ్రహ్మోత్సవాలు

చిన్నకల్వలలోని మహమ్మాయిదేవీ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

గరిష్టం/కనిష్టం
38.0/26.0

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. అప్పుడప్పుడు మేఘావృతమవుతుంది. పగలు ఎండగా, ఉక్కపోతగా ఉంటుంది. ఉదయం, రాత్రివేళ చలి గాలులు వీచే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

నేడు 'డయల్ యువర్ డీఎం'

మంథని: స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 వరకు ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం 99592 259 23 మొబైల్ నంబరుకు ఫోన్‌చేయాలని ఆయన కోరారు.

ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న భూమళ్ల చందర్

జ్యోతినగర్(రామగుండం): ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితుడైన భూమళ్ల చందర్ అన్నారు. స్థానిక ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి తనను యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడం అభినందనీయమన్నారు. కార్మికుల పక్షాన ఉద్యమించి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో నిలుస్తానని ఆయన అన్నారు. నాయకులు వేముల కృష్ణయ్య, ఆరెపల్లి రాజేశ్వర్, జమీల్‌పాషా, గోశిక రవి, బొద్దుల శ్రీనివాస్, వెంకటేశ్, లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఫార్వర్డ్‌బ్లాక్ నిరసన



ఢిల్లీలో ధర్నా చేస్తున్న స్థానిక నాయకులు

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో దేశరాజధాని ఢిల్లీలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బండ సురేందర్‌రెడ్డి, పెద్దపల్లికి చెందిన నాయకుడు బొంకూరి సురేందర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, నిత్యావసర సరుకుల ధరల పెంపు తదితర అంశాలపై పోరాటం సాగిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు కల్లెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

క్వింటాల్ పత్తి రూ.7,458

పెద్దపల్లిరూరల్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం పత్తి క్వింటాల్‌కు గరిష్టంగా రూ.7,458 ధర పలికిందని మార్కెట్ ఇన్‌చార్జి కార్యదర్శి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనిష్టంగా రూ.5,608, సగటు ధర రూ.7,231గా నమోదు అయ్యిందని ఆయన పేర్కొన్నారు.

నిరుద్యోగుల కోసమే గ్రంథాలయాలు



స్థల పరిశీలన చేస్తున్న అన్నయ్యగౌడ్

ధర్మారం(ధర్మపురి): నిరుద్యోగ యువకుల కోసమే ఆధునిక గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో నెగ్గాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ కోరారు. మండల కేంద్రంలో చేపట్టే గ్రంథాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అద్దె భవనంలోని లైబ్రరీ భవనంలో ఇంటర్నెట్, కూలర్ సౌకర్యం కల్పించిన ఆయన.. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సహకారంతో త్వరలోనే భవన నిర్మాణం చేపడతామని తెలిపారని కార్యక్రమంలో నాయకులు లావుడ్య రూప్లానాయక్, అరిగే లింగయ్య, పాలకుర్తి రాజేశంగౌడ్, నాగభూషణం, గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, సోగాల తిరుపతి, కాంపెల్లి రాజేశం, కమలేశ్, ఓరం చిరంజీవి, పాలకుర్తి సాయివినీత్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా అటెండర్ సస్పెన్షన్

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ అటెండర్ పోల రమేశ్‌ను సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తుండడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ తెలిపారు. ఈనెల 1 నుంచి విధులకు గైర్హాజరు కావడంతోపాటు మెమో జారీచేసినా వివరణ ఇవ్వలేదని ఆయన వివరించారు.

పదోన్నతి ప్రశ్నార్థకం

- ఇంకా విడుదలకాని 2023–24 పీఆర్పీ బకాయిలు
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- ఆందోళనకు సిద్ధమైన సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్





ఇటీవల సీఎండీ బలరాంతో భేటీ అయిన సింగరేణి అధికారుల సంఘం నాయకులు

గోదావరిఖని: సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ఆర్థికపరమైన ప్రయోజనాల కోసం సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉద్యమించేందుకు సిద్ధమవుతోంది. ప్రధానంగా పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీఆర్పీ) చెల్లించాలని పట్టుపడుతోంది. గతఆర్థిక సంవత్సరంతోపాటు పదేళ్ల క్రితం నాటి బకాయిలూ చెల్లించాలని డిమాండ్ చేస్తోంది. ఇందుకోసం దశలవారీ ఆందోళనలు చేపట్టి సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.

అధికారుల్లో నిరాశ, నిస్పృహ..

సింగరేణిలోని చాలామంది అధికారులు నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. ప్రధానంగా అంతర్గత పదోన్నతులకు నిబంధనలు అడ్డంకిగా మారడం, అధికారుల సంఘంలోని గత నాయకులు సమస్యలపై స్పందించకపోవడంతో అసంతృప్తి వెల్లువెత్తుతోంది. ఇటీవల నిర్వహించిన అధికారుల సంఘం ఎన్నికల్లో సీఎంవోఏఐ అధ్యక్షుడిగా లక్ష్మీపతిగౌడ్‌తో పాటు కొత్త కార్యవర్గం ఎన్నికైంది. ఈ నేపథ్యంలో అధికారుల సమస్యలు పరిష్కరించాలని సీఎంవోఏఐ యాజమాన్యం దృష్టికి తీసుకొస్తూనే ఉంది.

2007 – 2014 మధ్య అందని పీఆర్పీ బకాయిలు

పీఆర్పీ బకాయిల కోసం రిటైర్డ్ అధికారులు ఎదురు చూస్తూనే ఉన్నారు. బకాయిలు రాకుండానే ఇప్పటికే చాలామంది అధికారులు ఉద్యోగ విరమణ చేశారు. వీరిలో కొందరు కోర్టుకు వెళ్తే అనుకూల తీర్పు వచ్చినట్లు సంఘం నాయకులు చెబుతున్నారు. అయినా బకాయిల చెల్లింపులో కదలిక లేదు.

ఆందోళనలకు సమాయత్తం..

అధికారుల సమస్యల పరిష్కారం కోసం ఏరియాల వారీగా నిరసన ప్రదర్శనలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. తొలుత నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టనున్నారు. ఆ తర్వాత సీఎండీ, విద్యుత్ శాఖ మంత్రి, చివరకు సీఎంకు వినతిపత్రాలు అందజేసి ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు.

అంతర్గత పదోన్నతుల్లో అన్యాయం

అంతర్గత పదోన్నతుల్లో సింగరేణి అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అంటున్నారు. ఎక్స్‌టర్నల్ అధికారులకు పదోన్నతి కల్పిస్తున్నా.. అంతర్గతంగా పదోన్నతుల్లో అన్యాయమమే జరుగుతోందని వారు పేర్కొంటున్నారు. ఏడేళ్లుగా ఈ విషయంలో తీవ్రఅసంతృప్తికి లోనవుతున్నారు. ఫస్ట్‌క్లాస్ పాసైన అభ్యర్థుల విషయంలో కూడా అన్యాయమే జరుగుతోంది. గత స్ట్రక్చరల్ సమావేశంలో ఆమోదించినా.. ఇప్పటికీ చలనం లేకపోవడం అగ్నికి ఆజ్యం పోసినట్లవుతోంది.

ఉద్యమానికి సిద్ధం



సింగరేణి అధికారుల సమస్యలపై ఆందోళనకు సిద్ధమవుతున్నాం. ఇప్పటికే పలుదఫాలుగా యాజమాన్యం దృష్టికి సమస్యలు తీసుకెళ్లాం. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అంతర్గత పదోన్నతుల విషయంలో అన్యాయం జరిగింది. చాలామంది అధికారులు ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారు. సమస్యల పరిష్కారంలో రాజీలేకుండా ముందుకు సాగుతాం.

– పొనుగోటి శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, సీఎంవోఏఐ

అధికారుల ప్రధాన డిమాండ్లు..

- పెండింగ్ ఉన్నవాటటితోపాటు 2023 – 2024 పీఆర్పీ వెంటనే చెల్లించాలి
- 2007 – 2014 వరకు ఉన్న బకాయిలు కూడా ఇవ్వాలి
- న్యాయబద్ధమైన పదోన్నతి పాలసీ అమలు చేయాలి
- కోలిండియాలోని పదోన్నతి పాలసీని సింగరేణిలోనూ అమలు చేయాలి
- ఫస్ట్‌క్లాస్ మేనేజర్ల విషయంలో ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో మార్పులు చేయాలి
- విచారణ సమయంలో రావాల్సిన బెనిఫిట్స్ ఆపవద్దు
- కోలిండియా ప్రకారం డిజిగ్నేషన్స్ కేటాయించాలి
- క్షేత్రస్థాయి అధికారుల సౌకర్యాలు ఆధునీకీకరించాలి
- ఆస్పత్రి సౌకర్యాలు ఆధునీకీకరించి, రిటైర్డ్ అధికారులకు మెడికల్ కార్డు అందించాలి
- ఉచిత విద్యుత్, ఐఐటీ ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలి.



కాషాయ'కొండ'

- భక్తజన సంద్రమైన కొండగట్టు
- వైభవంగా అంజన్న చిన్నజయంతి వేడుకలు
- జైశ్రీరాం.. జైహనుమాన్ నామస్మరణలతో మార్మోగిన 'కొండ'
- భారీగా తరలివచ్చిన దీక్షాపరులు.. భక్తులు
- పర్యవేక్షించిన కలెక్టర్ సత్యప్రసాద్, ఈవో, అధికారులు







అంజన్నకు తలనీలాలు సమర్పిస్తున్న భక్తులు, తరలివస్తున్న దీక్షాపరులు, అంజన్న విగ్రహం



విద్యుత్ దీపాల వెలుగుల్లో కొండగట్టు ఆలయం

జగిత్యాల: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు కాషాయమయమైంది. జై శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణతో అంజన్న సన్నిధి మార్మోగింది. ఆలయంలో హనుమాన్ చిన్నజయంతి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం నుంచి దీక్షాపరులు వేలాదిగా తరలివస్తున్నారు. సాయంత్రం వరకు సుమారు 30 వేల మంది మాల విరమణ చేయగా.. అర్ధరాత్రి వరకు సంఖ్య భారీగా పెరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, ఇతర జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. అర్ధరాత్రి తర్వాత లక్షన్నరకు పైగా భక్తుల రాకతో కొండ కిక్కిరిసిపోయింది. కోనేటిలో స్నానమాచరించిన భక్తులు, క్యూలైన్ ద్వారా వెళ్లి ఇరుముడి సమర్పించి, మాల విరమణ చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరోరెండు రోజుల పాటు జరుగనున్న జయంతి ఉత్సవాలకు రద్దీ కొనసాగనుంది. జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించారు. మెడికల్ క్యాంప్‌లో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలన్నారు. కోనేరును తరచూ శుభ్రం చేయాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ రఘుచందర్, పంచాయతీ అధికారి మదన్‌మోహన్ తదితరులు ఉన్నారు.

నెలాఖరులోగా సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

పెద్దపల్లిరూరల్: రాజీవ్ యువ వికాసం పథకం కింద చేసుకున్న దరఖాస్తుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈనెలాఖరు వరకు పూర్తిచేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సమీక్షించారు. ఈనెల 14వరకు దరఖాస్తు దాఖలుకు గడువు ఉందని, ఇప్పటివరకు 32వేల దరఖాస్తులు అందాయన్నారు. మరో 3వేల వరకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పథకానికి ఒక దరఖాస్తును ఎంపిక చేసి మరొకరి దరఖాస్తును ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ కమిటీకి పంపాలని సూచించారు. లాభదాయక యూనిట్లు స్థాపించేలా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సీపీవో రవీందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, డీపీవో వీరబుచ్చయ్య, రంగారెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



పదకొండైనా దవాఖానా తెరవలే

ఇది సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలోని పల్లెదవాఖానా. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధుడు డాక్టరును సంప్రదించేందుకు శుక్రవారం ఉదయం 9.30 గంటలకు దవాఖానా వద్దకు వచ్చాడు. అప్పటికింకా ఆస్పత్రి తలుపులు తెరవలేదు. దాదాపు పదకొండు గంటలు దాటినా వైద్య సిబ్బంది, వైద్యులెవరూ అటువైపు రాలేదు. ఈ దృశ్యం 'సాక్షి' కెమెరాకు చిక్కడంతో వాట్సాప్ ద్వారా వైద్యాధికారి దృష్టికి వెళ్లింది. దీంతో పది నిమిషాల్లోనే సిబ్బంది ఆస్పత్రికి చేరుకున్నారని గ్రామస్తులు తెలిపారు. పల్లె, పట్టణ దవాఖానాలు, పీహెచ్‌సీలను కలెక్టర్‌తోపాటు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నా సిబ్బంది తీరు మారకపోవడం శోచనీయం.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

వక్ఫ్ బోర్డు బిల్లుపై నిరసన



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్/రామగుండం: పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు బిల్లును ఆమోదించడం సరికాదని జమాతే ఇస్లామీ హింద్, మైనార్టీ సంఘం నాయకులు అన్నారు. బిల్లు ఆమోదించడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు రామగుండంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు, మూసి వేశారు. ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ వేణుతోపాటు అధికారులకు వినతిపత్రాలు అందించారు.

డిగ్రీ విద్యార్థులకు సర్టిఫికెట్లు



సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు గిడ్డంగుల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్యతో కలిసి శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు. ముంబైలోని సెబీ, ఎన్ఐఎస్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన ఫైనాన్షియల్ లిటరసీ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన 10మంది విద్యార్థులు పాల్గొని సర్టిఫికెట్లు పొందారు. అధ్యాపకులు సతీశ్ కుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు అధిక ప్రాధాన్యం

- ఉన్నతంగా ఎదిగేందుకు పూలే ఆదర్శం
- కలెక్టర్ కోయ శ్రీహర్ష, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య
- జిల్లాలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి



నివాళి అర్పిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, అధికారులు



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే ఠాకూర్

పెద్దపల్లిరూరల్: సమాజంలో గౌరవంతోపాటు జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే చదువుతోనే సాధ్యమని గుర్తించి విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిబా పూలే జయంతిలో ఆయన మాట్లాడారు. బాలికావిద్యకు పూలే దంపతులు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. టీఎస్‌జీవోల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి, సి–విభాగం సూపరింటెండెంట్ బండి ప్రకాశ్, తహసీల్దార్ రాజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి 'పూలే'

గోదావరిఖని/గోదావరిఖనిటౌన్/రామగుండం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. జీడీకే–5గనిపై ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే విగ్రహాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, బీసీ సంఘం ఫౌండర్ పంజాల శ్రీనివాస్, అధ్యక్షులు వసంత్‌కుమార్, పెరుమాళ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, అనిల్‌గబాలే, దీటి చంద్రమౌళి, మల్లేశం, పూట్ల దేవాచారి, ఏసీపీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్థానిక రాజేశ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జ్యోతిబా పూలే జయంతి సభలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఏసీపీ రమేశ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాశ్, దాసరి ఉమ, సాంబమూర్తి పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని శ్రీరేణుకా ఎల్లమ్మను కృష్ణయ్య దర్శించుకొని పూజలు చేశారు. అంతకుముందు రైలులో రామగుండం రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ఆర్.కృష్ణయ్యకు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. నాయకులు చిలువేరు కుమార్, ఏరుకొండ తిరుపతి, బడికెల కరుణాకర్, కందుల పోశం పాల్గొన్నారు.

సీవరేజ్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలి

వ్యర్థ జలాలను శుద్ధి చేసే సీవరేజ్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. రూ.88 కోట్లతో ఐదు సీవరేజ్ ప్లాంట్లు మంజూరయ్యాయని, పనులు త్వరగా ప్రారంభించి గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. అధికారులు రామన్, దేవేందర్‌రెడ్డి, మౌనిక, మనోజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

'ఖని' బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా టి.సతీశ్, ఎస్.సంజయ్‌కుమార్ ఎన్నిక



నూతన కార్యవర్గం

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శిగా సిరిగ సంజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. మొత్తం 207మంది ఓటర్లలో 199 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అధ్యక్ష స్థానానికి పోటీపడిన తౌటం సతీశ్‌కు 71 ఓట్లు, బల్మూరి అమరేందర్‌రావుకు 59 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా పోటీచేసిన దేశెట్టి అంజయ్యకు 100 ఓట్లు రాగా, బోడ సమ్మయ్యకు 61 ఓట్లు వచ్చాయి. దీంతో అంజయ్య గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా ముచ్చకుర్తి కుమార్, కోశాధికారిగా ఎండీ ఉమర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా ఎ.ప్రదీప్‌కుమార్, సీనియర్ కార్యవర్గ సభ్యుడిగా పంగ శంకర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

మోదీ పాలనకు ప్రజామోదం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి



మాట్లాడుతున్న సంజీవరెడ్డి, పక్కన నాయకులు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నీతివంతమైన పాలననే ప్రజానీకం కోరుకుంటోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశమయ్యారు. ప్రపంచంలోని అగ్రదేశాలకు తీసిపోని విధంగా మనదేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారని వారు అన్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీకార్యకర్త, నాయకుడు ఇంటింటికీ తీసుకెళ్లాలని వారు కోరారు. నాయకులు జంగ చక్రధర్‌రెడ్డి, ఠాకూర్‌రాంసింగ్, అల్లెంకి ప్రకాశ్, నర్సింగ్, సతీశ్, దిలీప్‌కుమార్, సమ్మయ్య, శ్రీనివాసరావు, రవి, మంథెన కృష్ణ, రాజేందర్, మనోహర్, నరేశ్, గోపి, రమేశ్, మల్లారెడ్డి, సందీప్, పిట్టల వినయ్, సంతోష్, రాజేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియావైపు ప్రపంచ దేశాల చూపు..

ప్రపంచ దేశాలన్నీ ఇండియా వైపు చూస్తున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ సుభాష్‌నగర్‌లో చేపట్టిన 'గాం చలో – బస్తీ చలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కడారి అశోక్ రావు, సాదరి మహేందర్ యాదవ్, చాతరాజు రమేశ్, కూకట్ల నాగరాజు, వేగోళం శ్రీనివాస్‌గౌడ్, లంక శంకర్, ఏగోలపు సదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లిరూరల్: రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఫారాలను సెలవుదినాల్లోనూ అప్పగించవచ్చని అధికారులు శుక్రవారం తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లోనూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణకు సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ వెంకటేశ్, ఎంపీడీవో శ్రీనివాస్ వివరించారు.

క్లుప్తంగా

ఏసీబీకి చిక్కిన ట్రెజరీ ఉద్యోగి

- రూ.7వేలు తీసుకుంటూ పట్టుపడిన సీనియర్ అకౌంటెంట్ రఘు


ఏసీబీకి చిక్కిన సీనియర్ అకౌంటెంట్ అరిగె రఘుకుమార్

జగిత్యాల: కలెక్టరేట్ సముదాయంలోని ట్రెజరీ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ దాడులు జరిగాయి. రూ.7వేల లంచం తీసుకుంటూ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ అరిగె రఘుకుమార్ పట్టుపడ్డాడు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి వివరాల ప్రకారం.. ఓ ప్రభుత్వశాఖలో పనిచేసే ఉద్యోగి లోను కోసం కంట్రిబ్యూటరీ పెన్షన్స్కీంలో దరఖాస్తు చేసుకున్నాడు. రూ.1.04 లక్షలు మంజూరు కాగా.. చెల్లించడం సైతం జరిగింది. అయితే ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్గా పనిచేస్తున్న అరిగె రఘుకుమార్ ఆ వ్యక్తికి తరుచూ ఫోన్ చేసి రూ.7 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు శుక్రవారం 11గంటలకు డబ్బులు ఇస్తానని రఘుతో చెప్పాడు. ఉదయం 10 గంటల సమయంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో బృందం కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. సదరు ఉద్యోగి నుంచి రఘుకుమార్ తన కార్యాలయంలో రూ.7వేలు తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి కరీంనగర్ తరలించారు.

యువకుడిపై పోక్సో కేసు

ఎలిగేడు(పెద్దపల్లి): మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితుడు నవదీప్పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సనత్కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన దంపతులు తమ చిన్నారిని ఇంటి వద్ద వదిలి పనులకు వెళ్లారు. ఒంటరిగా ఉన్న బాలికకు మాయమాటలు చెప్పిన యువకుడు.. అత్యాచారానికి యత్నించగా భయపడి ఇంటికి పరుగులు తీసింది. తల్లిదండ్రులు వచ్చాక విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎస్సై గ్రామంలో శుక్రవారం విచారణ జరిపారు. నిందితుడి సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని, పోక్సో కేసు నమోదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని రిమాండ్కు తరలించారు.

రూ.13.67కోట్లకు తలనీలాల టెండర్

- రూ.5.34 కోట్లకు తగ్గిన రాజన్న ఆదాయం
- గత టెండర్ రూ.19.01 కోట్లు
- కమిషనర్కు నివేదిక సమర్పించిన ఆలయ అధికారులు
- టెండర్లో 33వ నిబంధనతో కాంట్రాక్టర్కు మేలు



వేములవాడ: రాజన్నకు భక్తులు సమర్పించుకునే తలనీలాలు సేకరించుకునేందుకు రెండేళ్ల కాలపరిమితితో శుక్రవారం నాలుగోసారి టెండర్ నిర్వహించినట్లు ఆలయ ఈవో వినోద్రెడ్డి తెలిపారు. ఆన్లైన్లో ఇద్దరు, బహిరంగ వేలం పాటలో ఇద్దరు పాల్గొన్నారు. ఇందులో బహిరంగ వేలంపాటకు హాజరైన కళావతి ఎంటర్ప్రైజెస్, నాగకుమారి ఎంటర్ప్రైజెస్ పాట పాడలేకపోయారు. తమిళనాడుకు చెందిన దొర్రై ఎంటర్ప్రైజెస్, కేఎం ఎంటర్ప్రైజెస్లు ఆన్లైన్లో వేలంలో పాల్గొన్నారు. ఇందులో రూ.13.67 కోట్లకు దొర్రై ఎంటర్ప్రైజెస్ హెచ్చుపాటదారుడిగా నిలిచారు. దీనిపై ఆలయ అధికారులు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్కు నివేదిక సమర్పిస్తున్నట్లు ఈవో తెలిపారు. కమిషనర్ ఆదేశాలతో సదరు టెండర్ ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు.

గతంలో కంటే తక్కువ..

ఏప్రిల్ 11తో ముగిసే కాంట్రాక్ట్ వేలం గతంలో రూ.19.01కోట్లకు నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి వచ్చిన వేలంలో రూ.13.67కోట్లు హెచ్చుపాట వద్ద నిలిచిపోవడంతో రాజన్న ఆదాయానికి రూ.5.34 కోట్లు ఎసరు పడనున్నట్లు తెలుస్తోంది. అయితే గత కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడం, ఆలయ అధికారులే తలనీలాలు పోగుచేయడం కొనసాగింది. ఈ నేపథ్యంలో స్పెషల్ పర్మిషన్ ఇచ్చేసి సదరు కాంట్రాక్టర్కు జూన్ వరకు చెల్లింపులకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇక శుక్రవారం జరిగిన తలనీలాల టెండర్పై కమిషనర్ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సింది. ఒకవేళ రూ.13.67కోట్లు హెచ్చుపాటను ఒప్పుకుంటే రాజన్నకు రూ.5.34కోట్ల ఆదాయం తగ్గింది.

టెండర్లో 33వ నిబంధన ఇదీ..

ఈసారి టెండర్ నిర్వహించే క్రమంలో 33వ నిబంధనలో భాగంగా అధికారులు కాంట్రాక్టర్కు పలు సూచనలిచ్చారు. ఆలయ విస్తరణ పనులు చేపట్టనున్న క్రమంలో ఎప్పుడైనా భీమేశ్వరాలయంలోకి దర్శనాలు కొనసాగించే అవకాశాలు ఉంటాయని.. ఈక్రమంలో రూ.13.67కోట్ల టెండర్ ప్రకారం ఏరోజు వరకు రాజన్న గుడి వద్ద తలనీలాల సేకరించారో అదే రోజు వరకు లెక్కలేసుకునే సౌలభ్యం కల్పించారు. ఒకవేళ భీమేశ్వరాలయంలో కల్యాణకట్ట ఏర్పాటు చేసి అవకాశం కల్పిస్తే సదరు కాంట్రాక్టర్కు ఇష్టమైతే ఉండొచ్చు లేదా తప్పుకోవచ్చనే నిబంధన పెట్టారు. దీంతో తలనీలాల టెండర్కు ఆదాయం తగ్గినట్లు కనిపిస్తోంది. ఈ సౌలభ్యాన్ని కాంట్రాక్టర్ తెలివిగా వినియోగించుకుని రాజన్న ఆదాయానికి గండికొట్టే ప్రమాదం లేకపోలేదని స్థానిక నాయీబ్రాహ్మణులు చర్చించుకుంటున్నారు.

నేరెళ్ల ఘటనపై ఎస్సీ కమిషన్ను తప్పుపడతారా?

- తక్షణమే దుష్ప్రచారం నిలిపేయండి
- లేనిపక్షంలో చర్యలు తప్పవు
- జాతీయ ఎస్సీ కమిషన్ హెచ్చరిక



సిరిసిల్ల/కరీంనగర్టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో 2017లో జరిగిన ఘటనపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రామచందర్ స్పందించారు. నేరెళ్ల ఘటనపై కొందరు సోషల్ మీడియా వేదికగా జాతీయ ఎస్సీ కమిషన్ను బద్నాం చేస్తున్నట్లు తెలుసుకున్న కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. దళితుల పక్షాన పనిచేసే ఎస్సీ కమిషన్ను దుష్ప్రచారం చేయడాన్ని నిలిపివేయాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరెళ్ల ఘటనలో ఎస్సీ కమిషన్ చేపట్టిన విచారణతోపాటు ప్రభుత్వానికి పంపిన మధ్యంతర నివేదికను విడుదల చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా, బాధ్యులపై చర్యలు తీసుకునేలా నివేదిక రూపొందించిన విషయాన్ని గుర్తుచేశారు. నేరేళ్ల గ్రామంలో విచారణ చేపట్టడంతోపాటు కరీంనగర్ జైలుకు వెళ్లి బాధితులను కలిసి స్టేట్మెంట్ రికార్డు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి కలెక్టర్, పోలీసు అధికారుల స్టేట్మెంట్ కూడా రికార్డ్ చేసినట్లు స్పష్టం చేశారు. 2017 ఆగస్టు 7న అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మధ్యంతర నివేదికలోని ఐదు ప్రధాన అంశాలను సైతం బహిర్గతం చేశారు. ఈ ఘటనపై హైలెవల్ కమిటీ ఏర్పాటు చేయాలని, అప్పటి ఎస్పీని బదిలీ చేయాలని, సంబంధిత డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలని, బాధితులకు పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, ఒక్కో బాధితుడికి రూ.5లక్షల పరిహారం అందించాలని నివేదికలో స్పష్టం చేసినట్లు రామచందర్ వివరించారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధ్యతాయుతంగా పనిచేస్తుంటే.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.

‘సుస్థిరం’.. గంద్రపల్లి గ్రామం


గంద్రపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం


2023-24లో పని చేసిన కార్యదర్శి ఝాన్సిని అభినందించిన జిల్లా పంచాయతీ అధికారులు(ఫైల్)

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సద్వినియోగం
- అత్యుత్తమ ప్రతిభతో 80.19శాతం మార్కులు
- కేంద్ర, రాష్ట్ర బృందాల సందర్శన, నివేదికలు

గంద్రపల్లి వివరాలు..

గ్రామ జనాభా	1,566
గృహాలు	476
పురుషులు	796
మహిళలు	770
తాగునీటి కనెక్షన్లు	469
రేషన్కార్డులు	476
పెన్షన్దారులు	219
ఉపాధి జాబ్కార్డులు	501
ఎస్హెచ్జీ గృహాలు	26
బ్యాంక్ లోన్ తీసుకున్న సంఘాలు	14
గ్యాస్ కనెక్షన్లు	459

జమ్మికుంట: రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనలో జిల్లాలోని జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామపంచాయతీ పని తీరు సుస్థిరంగా నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బృందాలు సందర్శించి నివేదికలు అందజేశాయి. ఫలితంగా సుస్థిర గ్రామ అభివృద్ధి లక్ష్య సాధనలో అత్యంత ప్రతిభ కనబరిచిన గంద్రపల్లి జిల్లాలో రెండవదిగా నిలిచింది. రాష్ట్రంలో 11వ స్థానంలో 80.19 శాతం మార్కులు దక్కించుకుంది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ గణాంకాల్లో రాష్ట్రంలోని 25 పంచాయతీల్లో ప్రత్యేక స్థానం సాధించింది.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు

పేదరికం లేని వ్యవస్థ నిర్మాణం, ఆహార భద్రత, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, ఆర్థిక అభివృద్ధి, అసమానతలు తగ్గించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేశారు. 2022-23, 2023-24 సంవత్సరంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి ఝాన్సి జిల్లా అధికారుల అభినందనలు, శుభాకాంక్షలు పొందారు.

నిధుల సద్వినియోగం

గంద్రపల్లిలో 2022-23, 2023-24 సంవత్సరంలో సుస్థిరమైన అభివృద్ధికి గ్రామ పంచాయతీ అధికారి, సర్పంచ్, పాలక వర్గంతోపాటు గ్రామస్తుల సహకారం ఎంతో కీలకంగా పని చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా కృషి చేశారు.

లక్ష్యం దిశగా కృషి



ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహాయ సహకారాలతో వంద శాతం సుస్థిర అభివృద్ధి లక్ష్యం దిశగా కృషి చేస్తూ ముందుకు సాగుతాం.

– వెంగల రాములు, పంచాయతీ కార్యదర్శి, గంద్రపల్లి

నిధులు సద్వినియోగం



ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేశాం. రానున్న రోజుల్లో వందశాతం మెరుగైన అభివృద్ధికి సహకారం అందిస్తాం.

– బల్మూరి పద్మసమ్మారావు, మాజీ సర్పంచ్, గంద్రపల్లి

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో సనుగుల మహిళ

- రూ.5వేలు మోసపోయిన వైనం

చందుర్తి(వేములవాడ): దుబాయ్లో ఉంటున్న కొడుకు ఆరోగ్యం బాగలేదని.. అతన్ని ఆస్పత్రికి తీసుకొచ్చామని సైబర్ నేరగాళ్లు చెప్పిన మాటలు విని.. ఓ తల్లి మోసపోయిన సంఘటన చందుర్తి మండలం సనుగులలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన జంగిటి లక్ష్మి కుమారుడు మనోజ్ ఆరు నెలల క్రితం దుబాయి వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తి సదరు మహిళకు ఫోన్చేసి ×నీ కొడుకు ఆరోగ్యం మంచిగా లేదని.. ఇప్పుడే ఆస్పత్రికి తీసుకొచ్చామని.. తమ నంబర్కు రూ.5వేలు పంపించాలనడంతో వెంటనే వాళ్లు చెప్పినట్లు చేసింది. రెండు గంటల తర్వాత కుమారుడి ఫోన్కు కాల్చేసి ఆరోగ్యం ఎట్లా ఉందని అడగగా.. తనకు ఏం కాలేదని, బాగానే ఉన్నట్లు చెప్పాడు. తనకు ఫోన్కాల్ వచ్చిన విషయాన్ని తల్లి చెప్పడంతో మోసపోయవాని కుమారుడు తెలిపాడు. వెంటనే లక్ష్మి తాను డబ్బులు పంపిన ఫోన్నంబర్కు కాల్ చేసి డబ్బులు వాపస్ పంపాలనగా.. ఇద్దరి మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. దీంతో అవతలి వ్యక్తి ఫోన్ కట్ చేసి తిరిగి ఎన్నిసార్లు చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మోసపోయానని గ్రహించింది. ఈ విషయాన్ని చందుర్తి పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ఈ విషయమై చందుర్తి ఎస్సై అంజయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహనీయులను స్మరించుకోవాలి


ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కరీంనగర్సిటీ: మహాత్ములను నిత్యం స్మరించుకుంటూ వారి సూచించిన బాటలో నడవాలని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ఉమేశ్కుమార్ తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గీతాభవన్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే పార్కు నుంచి యూనివర్సిటీ వరకు నిర్వహించిన ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు. మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పూలే, అంబేడ్కర్ గొప్ప దార్శనికులన్నారు. ర్యాలీలో విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు, జాతీయ సేవా పథకం వలంటీర్లు, ఆల్ఫోర్స్, వాగేశ్వరీ, ఎస్సారార్, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, శ్రీ చైతన్య వివేకానంద, అక్షయ కళాశాల నుంచి అధ్యాపకులు ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఓఎస్డీ టు వీసీ హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జయంతి, డా. పద్మావతి, శ్రీవాణి, రంగప్రసాద్, అబ్రరూల్ బాఖీ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

ముగ్గురు కి‘లేడీ’ల అరెస్ట్

- 30 తులాల వెండి స్వాధీనం

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని పైడబజార్ సింధూర జ్యూయలరీ దుకాణంలో పట్టగొలుసులు కొనుగోలు చేసేందుకు వచ్చిన మహిళలు యజమాని శ్రీనివాస్ దృష్టిని ఏమార్చి మూడు జతల వెండి పట్టగొలుసులను ఎత్తుకెళ్లిన విషయం విదితమే. ఈ కేసులో ముగ్గురు మహిళలను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై లక్ష్మణ్రావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గతనెల 23న పట్టగొలుసులు కావాలని ముగ్గురు మహిళలు వచ్చి పథకం ప్రకారం మూడు జతల పట్టగొలుసులను అపహరించి వెళ్లిపోయారు. ఆ తర్వాత పట్టగొలుసులు మాయమైనట్లు గుర్తించిన కట్ట శ్రీనివాస్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగలను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం ముగ్గురు మహిళలే నిందితులని గుర్తించి శుక్రవారం పట్టుకున్నారు. ఇందులో మొగుళ్లపల్లి మండలం ఇస్పెట్ గ్రామానికి చెందిన శనిగరపు పూలమ్మ, గుడిపాక రాధ, అన్నపూర్ణను అరెస్టు చేసినట్లు ఎస్సై వివరించారు. వారి నుంచి 30 తులాల వెండి (3జతల పట్టగొలుసులు) రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ముఖ్యనేతల సమావేశం


పార్టీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న గంగుల కమలాకర్, వినోద్ తదితరులు

కొత్తపల్లి(కరీంనగర్): చింతకుంటలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెల్లడించారు. చింతకుంటలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం మాజీ ఎంపీ బి.వినోద్కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తదితరులతో కలిసి సందర్శించారు. పార్టీ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.సింగిల్ విండో చైర్మన్ పీర్ల వేంకటేశ్వర్రావు, కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్ర రాజు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


అజయ్(ఫైల్)

కథలాపూర్(వేములవాడ): కథలాపూర్కు చెందిన పల్లికొండ అజయ్(18) శుక్రవారం రాత్రి బైక్పై వెళ్తూ అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోవడంతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అజయ్ తన స్నేహితుడితో కలిసి కథలాపూర్ గ్రామం నుంచి గుండు పెరమాండ్ల ఆలయం వైపు బైక్పై వెళ్తున్నారు. గ్రామశివారులో రోడ్డు పక్కన బైక్తోపాటు పడిపోయాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో యువకుడికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కోరుట్ల పట్టణంలోని ఆసుపత్రిలో చేర్పించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. అజయ్ బైక్ను ఏదైనా వాహనం ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యారా? లేక అదుపు తప్పి పడిపోయారా అనే విషయాలపై పోలీసులు, గ్రామస్తులు ఆరా తీస్తున్నారు. సీసీ పుటేజీలను పరిశీలించి కారణాలు తెలుసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

భ్రూణహత్యలో నలుగురిపై కేసు

చందుర్తి(వేములవాడ): భ్రూణహత్యల ఘటనలో ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం, ఆర్ఎంపీ,సదరు దంపతులపై శుక్రవారం కేసు నమోదైంది. డీఎంహెచ్వో రజిత తెలిపిన వివరాలు.. చందుర్తి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న రేగుల రాజు భార్య నవ్యకు అబార్షన్ చేయించారు. ఇందుకు సహకరించిన మూడపల్లికి చెందిన ఆర్ఎంపీ అల్లె రాజు, అబార్షన్ చేసిన వేములవాడకు చెందిన నందిని ఆస్పత్రి యాజమాన్యంపై డీఎంహెచ్వో వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాతృమూర్తి మనోవేదన

కట్టుకున్న భర్త మాటలు నమ్మి ఆ ఇల్లాలు ఐదు నెలల గర్భాన్ని తీయించుకుంది. భార్య కడుపులో పెరుగుతున్న శిశువుకు అవయవాలు పూర్తిగా రాలేదని, అంగవైకల్యంతో జన్మించే అవకాశం ఉందని నమ్మించిన భర్త ఆమెను అబార్షన్కు ఒప్పించాడు. భర్త మాటలు నమ్మి అబార్షన్ చేయించుకుంది. ఇప్పుడు ఆ మాతృమూర్తికి గర్భశోకంతోపాటు కేసు నమోదుకావడంతో ఆ తల్లి మనోవేదనకు అంతులేకుండా పోయింది.

భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): అదనపు వరకట్నం కోసం భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ సిరిసిల్ల మొదటి అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి కె.సృజన శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన అడిగే మాధవికి చిన్నబోనాలకు చెందిన పడిగే తిరుపతితో 2007లో వివాహమైంది. ఆ సమయంలోనే రూ.4లక్షలు నగదు, ఐదు తులాల బంగారం, 30 తులాల వెండి, ఇతర సామగ్రి వరకట్నంగా ముట్టజెప్పారు. తర్వాత కొద్ది రోజులకు అదనపు వరకట్నం కోసం తిరుపతితోపాటు అత్తమామలు వేధించారు. వేధింపులు భరించలేక తల్లి గారింటికి రాగా.. భర్త తిరుపతి మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో మాధవి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జి.. నిందితుడు తిరుపతికి ఏడాది జైలు, రూ.వేయి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై వివరించారు.

సన్నద్ధం.. సందిగ్ధం

- గ్రామాల్లో సమ్మర్ క్యాంపులకు సై
- క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహణకు శ్రీకారం
- పట్టణాల్లో నగరపాలక, మున్సిపల్ ఆధ్వర్యంలో సందిగ్ధం

క్రీడాశాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు ఇలా..

జిల్లా	చివరి తేదీ
రాజన్న సిరిసిల్ల	ఈ నెల 18
జగిత్యాల	ఈ నెల 19
కరీంనగర్	ఈ నెల 20
పెద్దపల్లి	ఈ నెల 22



కరీంనగర్ స్పోర్ట్స్: పాఠశాల విద్యా సంవత్సరం ముగుస్తోంది. త్వరలో సెలవులు ప్రకటించనున్నారు. వేసవి సెలవుల్లో తల్లిదండ్రులతో పాటు పిల్లలు సైతం ఏదేని క్రీడలో తర్ఫీదు పొందాలని ఆసక్తి చూపుతుంటారు. ఇలాంటి వారికి సమ్మర్ క్యాంపులు ఉపయుక్తంగా ఉంటున్నాయి. 2025 ఏడాదిలో సమ్మర్ క్యాంపు నిర్వహణకు ఉమ్మడి జిల్లా క్రీడాశాఖ శ్రీకారం చుట్టింది. అయితే కరీంనగర్, రామగుండం నగరపాలకతో పాటు జగిత్యాల, సిరిసిల్ల మున్సిపాలిటీల్లో ఆ ఊసే లేకపోవడం గమనార్హం.

మే 1 నుంచి క్రీడాశాఖల ఆధ్వర్యంలో..

జిల్లా యువజన, క్రీడాశాఖల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్లు నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఉత్తర్వులు జారీ చేసింది. మే 1 నుంచి 31వరకు వేసవి శిబిరాలు నిర్వహించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లోని పాపులారిటీ ఉన్న క్రీడాంశాల్లో ఎంపిక చేసిన 10 గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణనివ్వాలని సూచించింది. పీఈటీలకు నెల రోజుల శిక్షణ కాలానికి గౌరవ వేతనం కింద రూ.4వేలు ఇవ్వనున్నారు.

పట్టణాల్లో ఊసేలేదు!

క్రీడాశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుండగా.. అర్బన్ ప్రాంతాల్లో ఊసే లేకుండా పోయింది. వారం రోజుల్లో పాఠశాల విద్యా సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ, రామగుండం నగరపాలక సంస్థ, సిరిసిల్లలో ఎలాంటి సన్నాహాలు ప్రారంభించడం లేదు. జగిత్యాలలో ఈసారైనా సమ్మర్ క్యాంపు నిర్వహించాలని పలువురు తల్లిదండ్రులు, క్రీడా విశ్లేషకులు కోరుతున్నారు. ఆయా బల్దియాల్లో పాలకవర్గం పదవీకాలం ముగియగా.. ప్రత్యేకాధికారులు ఈ విషయమై చొరవ తీసుకోవాలని సూచిస్తున్నారు.

గడువు పెంచుతాం

గ్రామీణ ప్రాంతాల్లో 10 వేసవి క్రీడాశిక్షణ శిబిరాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నాం. ఆసక్తి గల కోచ్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. జగిత్యాలలో గడువును 18వ వరకు పొడిగించాం. శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి. ఇక్కడ శిక్షణ తీసుకున్నవారు భవిష్యత్లో క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు.

– రవి కుమార్, సురేశ్, డీవైఎస్వోలు జగిత్యాల, పెద్దపల్లి

జగిత్యాలలో ప్రారంభించాలి

ఉమ్మడి జిల్లాలో క్రీడారంగంలో జగిత్యాలది అరుదైన ఘనత. పక్క జిల్లా కేంద్రాల్లో కొన్నేళ్లుగా మున్సిపల్, నగర పాలక సంస్థల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్లు నిర్వహిస్తున్నారు. జగిత్యాలలో నేటికీ నోచుకోకపోవడం శోచనీయం. క్రీడారంగానికి సంబంధించి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు సమ్మర్ క్యాంప్లు నిర్వహించాలి.

– వేణు, పీడీ, జగిత్యాల